


www.tharanam.net

# తరణం

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**మంగళవారం** మే 21,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువు వైశాఖ మాసం - శుక్ల పక్షంతిథి:త్రయోదశి సా4.38 వరకువారం:మంగళవారం (భౌమ్యవాసరే ) నక్షత్రం:స్వాతి పూర్తియోగం:వ్యతీపాతం మ12.21 వరకు కరణం:తైతుల సా4.38 వరకు తదుపరి గరజి తె5.15 వరకువర్జ్యం:ఉ11.14 - 12.58దుర్ముహూర్తము:ఉ8.04 - 8.55మరల రా10.49 - 11.33అమృతకాలం:రా9.41 - 11.25రాహుకాలం:మ3.00 - 4.30 యమగండ/కేతుకాలం:ఉ9.00 - 10.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 222 వైఎస్ఆర్/కడప మంగళవారం,21 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 222 YSR/KADAPA Tuesday, 21 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# సంచలన హామీ ఇచ్చిన ప్రధాని మోదీ

ఢిల్లీ: మే 20. (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల ఐదవ దశ పోలింగ్‌కు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన హామీ ఇచ్చారు. ఇకపై అవినీతిపరులను బయట ఉండనివ్వనని, ఈ మేరకు దేశ ప్రజలకు మరో గ్యారంటీ ఇస్తున్నానని ఆయన అన్నారు.పశ్చిమ బెంగాల్‌లోని పురులియా బహిరంగ సభలో మాట్లాడుతూ మోదీ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. " నేను ఇప్పుడు చెబుతున్నా.... అవినీతిపరులను జైలు బయట ఉండనివ్వను. జూన్ 4 తర్వాత మేం కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. అనంతరం అవినీతిపరులు వారి పూర్తి జీవితాన్ని జైలులోనే గడపాల్సి ఉంటుంది" అని అన్నారు.రేపు నాలుగో దశ పోలింగ్...కాగా లోక్‌సభ ఎన్నికలు-2024 ఐదవ దశకు సర్వసిద్ధమైంది. రేపు (సోమవారం) ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని మొత్తం 49 లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. ఎన్నికలను పటిష్ఠంగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ విడత ఉత్తరప్రదేశ్‌లోని 14 లోక్‌సభ, మహారాష్ట్రలో 13, బెంగా ల్‌లో 7, బిహార్, ఒడిశాలో 5, ఝార ండ్ 3 స్థానాలతో పాటు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో ఒక్కో నియోజక వర్గానికి పోలింగ్ జరగనుంది. ఈ విడతలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.ఐదో విడతలో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 33 శాతం మంది కోటీశ్వ రులు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాలు చెబుతున్నాయి. కాగా ఈ దశలో పోటీ చేస్తున్న ప్రముఖ వ్యక్తుల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాయబరేలీ, లఖ్‌నవూ నుంచి రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్,



అమేథీ నుంచి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, సరన్ లోక్‌సభ స్థానం నుంచి ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ సీఎం లాలుప్రసాద్ కుమార్తె రోహిణి ఆచార్య, జమ్ముకశ్మీర్‌లోని బారాముల్లా నుంచి నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్నారు.

# ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం.. మోదీ దిగ్భ్రాంతి



ఇంటర్నెట్‌డెస్క్: మే 20. (తరణం బ్యూరో) హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందడంపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి.భారత ప్రధాని నరేంద్రమోదీ(%వీశీఎఱ%) ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారత్-ఇరాన్ సంబంధాల బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆయన కుటుంబ సభ్యులకు, ఇరాన్ ప్రజలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విచారకర సమయంలో ఇరాన్‌కు అండగా ఉంటాం" అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు.

# సార్వత్రిక సమరం.. ఐదో విడత పోలింగ్ ప్రారంభం..

## ఆ 2 స్థానాలపై అందరి దృష్టి

ఇంటర్నెట్ డెస్క్: మే 20. (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల ఐదో విడత పోలింగ్ ప్రారంభమైంది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాలకు నేడు ఓటింగ్ జరుగుతోంది.ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలను ఏడు విడతల్లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దేశంలో మొత్తంగా 543 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. ఐదో దశతో కలిపితే 428 సీట్లకు పోలింగ్ పూర్తవుతుంది.బరిలోని ప్రముఖులు..ఈ విడతలో (మొత్తం 695 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ జాబితాలో రాజ్‌నాథ్ సింగ్, పీయూష్ గోయల్, స్మృతి ఇరానీ తదితర కేంద్ర మంత్రులతోపాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా వంటి ప్రముఖులు ఉన్నారు.ఈ రాష్ట్రాల్లో..అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమ బెంగాల్‌లో 7, బిహార్‌లో 5, ఝార ండ్‌లో 3, జమ్మూకశ్మీర్‌లో 1, లద్దాఖ్‌లో 1 స్థానానికి పోలింగ్ జరుగుతోంది. ఒడిశాలో ఐదు లోక్‌సభ స్థానాలతోపాటు 35 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్‌లో ఇప్పటివరకు ప్రతి విడతలోనూ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీనికితోడు ఐదో విడతలోని 57% పోలింగ్ కేంద్రాలను సున్నితమైనవిగా గుర్తించడంతో.. ముందుజాగ్రత్త చర్యగా 60 వేలకుపైగా కేంద్ర బలగాలతోపాటు 29,172 మంది రాష్ట్ర పోలీసులను మోహరించారు.అందరి దృష్టి ఆ రెండు స్థానాలపై..ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ, అమేథీ స్థానాలపై సర్వత్రా ఆసక్తి



నెలకొంది. ఈ రెండూ కాంగ్రెస్‌కు కంచుకోటల్లాంటి సీట్లు. అయితే అయిదేళ్ల కిందట అమేఠీలో రాహుల్‌గాంధీపై స్మృతి ఇరానీ విజయం సాధించి సంచలనం సృష్టించారు. ప్రస్తుతం రాయ్‌బరేలీలో రాహుల్ పోటీ చేస్తున్నారు. అమేఠీలో స్మృతి ఇరానీపై గాంధీ కుటుంబ సన్నిహితుడు కిశోరీలాల్ శర్మను కాంగ్రెస్ బరిలో దించింది. లఖ్‌నవూలో హ్యాట్రిక్‌పై రాజ్‌నాథ్ సింగ్ గురిపెట్టారు.

# బెంగళూరులో 100 మందితో రేవ్‌పార్టీ..

## పట్టుబడ్డ తెలుగు టీవీ నటీనటులు



బెంగళూరు: మే 20. (తరణం బ్యూరో)బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టుబడ్డారు. ఓ వ్యాపారవేత్తకు చెందిన ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడి చేశారుదాదాపు 100 మందికి పైగా పార్టీకి హాజరయ్యారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే పార్టీకి వచ్చిన ఓ కారులో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సంబంధించిన స్టిక్కర్ దొరికింది. పార్టీలో పలు రకాల డ్రగ్స్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫామ్ హౌస్ పరిసరాల్లో జాగ్వార్, బెంజ్ సహా ఖరీదైన 15 ఖరీదైన కార్లను జప్తు చేశారు. ఐదుగురిని అరెస్టు చేసిన ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇజ్రాయెల్-హమాస్ చర్చలలో 'ప్రతిష్టంభన'

జెరూసలెం: మే 20. (తరణం బ్యూరో) ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలు తీవ్ర విభేధాల కారణంగా నిలిచిపోయాయని ఇజ్రాయెలీ బ్రాడ్కాస్టర్ కాన్ వార్తాసంస్థ అనామక మూలాలను ఉటంకిస్తూ నివేదించింది.కతార్, ఈజిప్ట మధ్యవర్తిత్వంతో కొనసాగుతున్న చర్చలలో 'ప్రతిష్టంభన' ఏర్పడిందని హారెట్జ్ పత్రిక ధృవీకరించింది. గత అక్టోబరులో గాజాలోని హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1,200 మందిని చంపి, వందలాది మందిని అపహరించారు. వారిలో ఎక్కువ మంది పౌరులు, అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైన్యం జనసాంద్రత కలిగిన పాలస్తీనియన్ భూభాగం గాజాపైన అప్పటి నుంచి భారీ వైమానిక బాంబు దాడులను చేస్తోంది. గాజాలోని హమాస్-నియంత్రిత ఆరోగ్య అధికారుల ప్రకారం ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ 35,000 మంది పాలస్తీనియన్ల ప్రాణాలను బలిగొంది. దాదాపు 80,000 మంది గాయపడ్డారు.ఖతారీ, ఈజిప్షియన్, అమెరికా మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణకు ఇరువర్గాలు అంగీకరించేలా చేయటానికి నెలల తరబడి ప్రయత్నిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఆ ప్రయత్నాలు స్పష్టంగా ఫలించలేదు. 'ఈజిప్ట్, ఖతార్ లు హమాస్ వాదనను సమర్ధించటం వల్ల' చర్చలు 'ప్రస్తుతం జరగడం లేదు' అని కాన్ శుక్రవారం తన నివేదికలో ఆరోపించింది. కాన్ మీడియా సంస్థ ప్రకారం, బందీలను విడుదల చేయడానికి బదులుగా కాల్పుల విరమణను పాటించాలని మధ్యవర్తులు సూచించారు.పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్, ఇజ్రాయెల్ మధ్య 'తీవ్ర స్థాయిలో' అభిప్రాయ భేదాలు ఉన్నాయని, ప్రత్యేకించి ప్రతి ఒక్కటి 'యుద్ధం ముగింపు'ని ఎలా నిర్వచించాలనే దానిపై కాన్ దాని అనామక మూలాలను ఉటంకిస్తూ పేర్కొంది. గ్రూప్ అభ్యర్థన మేరకు ఖైదు చేయబడిన హమాస్ మిలిటెంట్లను బేషరతుగా విడుదల చేయడానికి ఇజ్రాయెల్ నిరాకరించడం వివాదాస్పదమైన మరొక ప్రధాన అంశంగా ఉంది. చర్చలు 'ప్రస్తుతం ప్రతిష్టంభనలో ఉన్నాయి. ఎటువంటి పురోగతి లేదు' అని చర్చల గురించి తెలిసిన పేరులేని విదేశీ మూలాన్ని ఉటంకిస్తూ శనివారంనాడు ఇజ్రాయెల్ వార్తా పత్రిక హారెట్జ్ నివేదించింది.ఇటీవలి వారాలలో 'కొంత



కదలికను' చూశామని, అయితే 'దురదష్టవశాత్తు విషయాలు సరైన దిశలో కదలటం లేదని' మంగళవారం ఖతార్ ప్రధాన మంత్రి, షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్రహ్మాన్ అల్ థానీ వెల్లడించాడు. 'ప్రస్తుతం, మేము దాదాపు ప్రతిష్టంభన స్థితిలో ఉన్నాము' అని అతను చెప్పాడు. 'యుద్ధాన్ని ముగించాలని కోరుకునే ఒక పార్టీ ఉంది, అది బందీల గురించి మాట్లాడుతుంది. బందీల విడుదలను కోరుకునే పార్టీ ఉంది. అది యుద్ధాన్ని కొనసాగించాలని కోరుకుంటుంది' అని షేక్ అల్ థానీ అన్నాడు. ఈ ప్రాథమిక సమస్యపై ఇజ్రాయెల్, హమాస్ ఒక అవగాహనకు రాకపోతే చర్చల పురోగతిపై పెద్దగా ఆశ లేదని ఆయన హెచ్చరించాడు. ఇజ్రాయెల్ చిత్తశుద్ధితో శత్రుత్వానికి ముగింపు పలకాలని కోరుతున్నదా? అని కూడా ఖతార్ ప్రధాని ప్రశ్నించాడు.

# కవిత కస్టడీ జూన్ 3 వరకు పొడగింపు



ఢిల్లీ: మే 20. (తరణం బ్యూరో)ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యు కోర్టు మరోసారి పొడగించింది.

ఇవాళ(సోమవారం) మధ్యాహ్నం రౌస్ అవెన్యు కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవితను తిహార్ జైలు అధికారులు ప్రవేశపెట్టారు. సీబీఐ కేసులో విచారణ జరిపిన అనంతరం కవిత కస్టడీనీ జూన్ 3 వరకు పొడగిస్తున్నట్లు రౌస్ అవెన్యు కోర్టు న్యాయమూర్తి తెలిపారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేసిన నేపథ్యంలో ఆమె ప్రస్తుతం తిహార్ జైల్లో ఉంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో కవిత పాత్రను ప్రస్తావిస్తూ ఇటీవల ఈడీ చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు ఈడీ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు ఈ నెల 24న విచారణ చేపట్టనుంది.

21.05_Thur-Tharanam 1-8.qxd 5/20/2024 8:03 PM Page 2



# సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

## జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్



కడప మే 20 (తరణం క్రైమ్ రిపోర్టర్ )జూన్ నెల 4 న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రొద్దుటూరు నియోజకవర్గ కౌంటింగ్ కు సంబంధించి చేపట్టాల్సిన బందోబస్త్ ఏర్పాట్లపై స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులతో సూక్ష్మ స్థాయిలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి కౌంటింగ్ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఎక్కడెక్కడ, ఎవరు, ఎలా విధులు నిర్వహించాలో ఆదేశాలిచ్చారు.కౌంటింగ్ నేపథ్యంలో జూన్ నెల 1 నుండి 6 వరకూ ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎస్.పి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే రాజకీయ నేతల గృహనిర్బంధాలు, జిల్లా బహిష్కరణ అమలు చేయడం జరుగుతుందని ఎస్.పి వివరించారు. ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కూడా నాన్ బెయిలబుల్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. సమావేశంలో ప్రొద్దుటూరు డి.ఎస్.పి మురళీధర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ శ్రీకాంత్, టూ టౌన్ సి.ఐ అబ్దుల్ కరీం, త్రీ టౌన్ సి.ఐ వెంకటరమణ, రూరల్ సి.ఐ రమణారెడ్డి, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# మహా ప్రసాద వినియోగంతో ముగిసిన బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహొత్సవాలు

**- 6 రోజులపాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించిన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి**



బ్రహ్మంగారి మఠం, మే 20(తరణం విలేఖరి) పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠము నందు జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన గురుపూజ మహొత్సవంలో భాగంగా 6 వ రోజు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 331 ఆరాధన గురు పూజ మహొత్సవాలు మహా ప్రసాద వినియోగంతో ముగిసినట్లు దేవదాయశాఖ ఏసి, మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పేర్కొన్నారు. ఆరు రోజుల పాటు నిర్వహించిన ఆరాధన ఉత్సవాలను వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు.

# తిరుపతి నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన హర్షవర్ధన్ రాజు



తిరుపతి, మే 20 తరణం విలేఖరికొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇక్కడ ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్నాను.ఈ బాధ్యతను ఛాలెంజింగ్ భావిస్తున్నాను.జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష జరిపి ఇక్కడ పరిస్థితులపై అవగాహన పెంచుకుంటానుపరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చి, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా చేయడమే మొదటి బాధ్యత.సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకదృష్టిసారిస్తాను.ప్రజలకు పోలీసులపై మరింత గౌరవం పెరిగేలా చేస్తాను.సిబ్బంది తప్పు చేసినసహించేదిలేదు.ఎవరైనా ఈసి ఆదేశాలకు అనుగుణంగా పని చేయాల్సిందేఎవరైనా రాజకీయ నాయకులకు మాటలకు తలొగ్గి తప్పు చేస్తే.అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాను.ఎన్నికల కౌంటింగ్ కు ఎవరైనా ఆటంకాలు కలిగించి లా అండ్ ఆర్డర్ కు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటా

# శతాధిక వృద్ధురాలు శంఖుపల్లి చెన్నమ్మ (102) మృతి.

**కమలాపురం లో మనవడు వేణుగోపాల్ రెడ్డి వద్ద ఉంటున్న చెన్నమ్మ .**



కమలాపురం, మే 20(తరణం విలేఖరి)కమలాపురంకు చెందిన శతాధిక వృద్ధురాలు శంఖుపల్లి చెన్నమ్మ (102) ఆదివారం మృతి చెందారు. .కమలాపురం లో కుమార్తె చిట్టెం లక్షుమ్మ, మనవడు చిట్టెం వేణుగోపాల్ రెడ్డి ల వద్ద చెన్నమ్మ ఉంటున్నారు. శతాధిక వృద్ధురాలు అయినప్పటికీ సాధారణంగా తనే స్వయంగా రోజువారీ దినచర్యలు తానే స్వతహాగా చేసుకొనేది, ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి సమయంలో కొంతమేర అనారోగ్యా నికి గురైన శంఖుపల్లి చెన్నమ్మకు పల్స్ రేట్ , బి.పి. లెవెల్ తగ్గిపోవ దంతో వెంటనే 108 ద్వారా కడప రిమ్స్ కు తరలించి వైద్యం చేస్తున్న తరుణంలో ఫలితం లేకపోయింది. చెన్నమ్మ మృతదేహాన్ని కమలాపురం తన మనవడి ఇంటికి తీసుకు రాగా , చెన్నమ్మ స్వగ్రామ పోరుమామిళ్ళ ,బద్వేల్ ప్రాంతవాసులు, బంధువులు కమలాపురం లో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. చెన్నమ్మకు కేవలం ఒకే ఒక కుమార్తే కాగా ,తన వృద్ధాప్యం అంతా కూతురు ,అల్లుడు మనువడు, మనువరా ళ్ళ వద్ద జీవనం గడిపింది.అయితే కుమారులు లేని చెన్నమ్మకు కుమార్తె తరుపున ఒక మనవడు ,ముగ్గురు మనవరాళ్లు వారికి వివాహాలు కావడంతో వారి పిల్లలు 7 మంది ముది మనివళ్ళ తరంను సైతం చూసిన ఘనత చెన్నమ్మది, అదేక్రమంలో తన సొంత చెల్లెలు రాముల్లమ్మకు 7 మంది మగ సంతానం కావడంతో , మరో ప్రక్క తనకు కొడుకులు లేని కారణంగా వారినే తన కొడుకులుగా తీర్చిదిద్ది వారందరికీ వివాహం కావడంతో కోడళ్ళు, మనవళ్ళు , మనువరా ళ్ళ వివాహాలు వారి పిల్లలను సైతం ఇలా సుమారు 100 మందిని పైగా తన చివరి శ్వాసవరకు అందరినీ తారతమ్యం లేకుండా ఒకే కుటుంబంగా తన కుటుంబ సభ్యులుగా చూసిన చెన్నమ్మ వారందరి అభిమానాన్ని చొరగొంది అనడంలో సందేహం లేదు.ఈ విషయం తెలుసుకున్న పలువురు కమలాపు రం నేతలు, రాజకీయ నాయకులు ఆదివారం వారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం మనువల్లు మనవరాళ్లు అంత్యక్రియలు నిర్వహించారు.

# సిపిఎం జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిసభ

**-దేశంలో భాషా ప్రయుక్తరాష్ట్రాల ఏర్పాటు ఉద్యమనిర్మాత సుందరయ్య.**

**-సిపిఎం ఆవిర్భావ ప్రధాన కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య.**

**-మొదటి పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నాయకుడు సుందరయ్య.**

**-శ్రామిక ప్రజలమధ్య అనైక్యతను, ఘర్షణను తొలగించి ఐక్యతను పెంచిన కమ్యూనిస్టు సుందరయ్య.**

**-రాజకీయ సమానత్వంతోపాటు సాంఘిక, ఆర్థిక సమానత్వం కావాలని కోరుకున్నవ్యక్తి సుందరయ్య.**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.**



కడప, చిన్న చౌక్, మే -20-(తరణం విలేఖరి)- మే 19వ తేదీ ఆదివారం సిపిఎం ఆవిర్భావ నిర్మాత తొలిపార్లమెంటు ప్రతిపక్షనాయకులు ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని కడప పాతబస్టాండ్ వద్దగల సిపిఎం జిల్లాకార్యాలయంలో కామ్రేడ్ ఎ.రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమంలో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్ట్), కడపజిల్లా కార్యదర్శి కామ్రేడ్ జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... స్వాతంత్ర ఉద్యమంలో దేశంలోని 420 రాచరిక సంస్థానాల రద్దుకోసం, భూమికోసం, భుక్తికోసం, మానవ విముక్తికోసం ఉద్యమాలు నడిపిన కామ్రేడ్ సుందరయ్య భారతదేశంలో స్వాతంత్ర అనంతరం భాషా ప్రయుక్తరాష్ట్రాల ఏర్పాటుకోసం కృషిచేసిన, కమ్యూనిస్టు ఉద్యమ పార్లమెంటరీ మొదటి ప్రతిపక్షనాయకుడిగా, సిపిఎం ఆవిర్భావ తొలి ప్రధాన కార్యదర్శిగా, దేశంలోని శ్రామిక ప్రజలమధ్య అనైక్యతను, ఘర్షణను తొలగించి, ఐక్యతను పెంచి, కార్మిక రాజ్యంకోసం, సోషలిస్టువ్యవస్థ నిర్మాణంకోసం, దేశంలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు నేడు దేశవ్యాప్తంగా నివాళులు అర్పిస్తున్నామని ఆయన కొనియాడారు. నేడు దేశంలోని రాజకీయ పరిస్థితులగురించి మాట్లాడుతూ.. రాజకీయాలు ప్రజాసేవకు కేంద్రంగా ఉండాలని, నేటి పాలకులు వ్యాపారంగా మార్చుకుంటున్నారని ఆయన ఎద్దేవచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతి ఊబిలో కూరుకు పోతున్నాయని, కంచే చేనుమేసిన చందంగా నేటిపరిస్థితులు ఏర్పడినట్లు గుర్తుచేశారు. నరేంద్రమోడీ, బిజెపి ప్రభుత్వం ఓట్లకోసం, అధికారంకోసం, దేశంలో మత ఉద్రిక్తతలు ప్రేరేపిస్తున్నారని, ఇది దేశ సమైక్యత, సమగ్రతలకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. విదేశీ స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని దేశంలోని ప్రకృతిసంపదను దోచుపెట్టేవిధంగా కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని వీరి పరిపాలనకు నేడు జరిగిన ఎన్నికలు చరమగీతం పాడతాయని ఆయన హెచ్చరించారు. "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అనే పుస్తకంరాసి రాష్ట్రంలోని మేధావి వర్గానంతా ఆలోచింపజేసిన విజ్ఞానప్రదాత సుందరయ్య అని, నేడు దేశంలోని , రాష్ట్రంలోని ప్రగతిశీల భావాలు కలిగిఉన్న ప్రజాస్వామికవాదులందరూ ఏకమై భారత రాజ్యాంగాన్ని , భారత లౌకిక వ్యవస్థను, ఫెడరల్ వ్యవస్థను, వ్యక్తి స్వేచ్ఛను, రాజ్యాంగ సంస్థలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.18వ సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో, బిజెపి, వైసిపి ప్రభుత్వాలు తొలగిపోయి దేశంలో "ఇండియా వేదిక" రాబోతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్ , జిల్లాకమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, లక్ష్మీదేవి, సిపిఎం సీనియర్ నాయకులు పాపిరెడ్డి, కడప నగరకమిటీ సభ్యులు సుబ్బయ్య, రాజేంద్ర, సిపిఎం ప్రజాసంఘాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా సాగిన బ్రహ్మ రథోత్సవము





బ్రహ్మంగారి మఠం, మే 20(తరణం విలేఖరి) :పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠము నందు జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన గురుపూజ మహొత్సవంలో భాగంగా 5 వ రోజు గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి అలంకరణలతో బ్రహ్మ రథం నుండి వేలాదిమంది భక్తులకు దర్శనమిచ్చారు. కన్నుల పండుగలా నిర్వహించిన బ్రహ్మ రథోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో తిలకించారు. మైదుకూరు డి.యస్.పి. వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ విద్యాసాగర్ పరిరక్షణలో సుమారు 150 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 14 నుండి ప్రారంభమైన ఆరాధన ఉత్సవాలు మహాప్రసాద వినియోగంతో ముగియనున్నట్లు దేవాదాయ శాఖ ఏసి, మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. గత మూడు రోజుల నుండి వాతావరణం అనుకూలించడంతో దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది. ప్రతిరోజు ఉత్సవంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ యాజమాన్యం తీసుకోవడం జరిగింది. మండల కేంద్రం నందు వివిధ సామాజిక వర్గానికి చెందిన అన్నదాన సత్రాలలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. హరి కథలు, డ్రామాలు, భజనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలతోపాటు భక్తులకు మంచినీరు, మజ్జిగ, ప్రసాదములు అందజేయడం జరిగింది. ఐదు రోజులపాటు జరిగిన ఆరాధన ఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు బద్వేలు, మైదుకూరు, గిద్దలూరు డిపోల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. పూర్వపు మఠాధిపతి శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి పెద్ద భార్య కుమారులు వెంకటాద్రి స్వామి, భద్రయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, బ్రహ్మయ్య స్వామి, చిన్న భార్య కుమారులు గోవింద స్వామి, వరదరాజ స్వామి పర్యవేక్షణలో ఆరాధన ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. భక్తులకు అందుబాటులో శ్రీ గోవిందమాంబ సదనం, శ్రీ వీర గురు సదనం, టీటీడీ గదులు, మఠం పార్కు నందు ఉన్న ధ్యాన మందిరం లాంటి సౌకర్యాలను భక్తులకు అందుబాటులో ఉంచారు. భగవంతుని సేవలో భక్తులు భక్తుల సేవలో మండలంలోని ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

21.05_Thur-Tharanam 1-8.qxd 5/20/2024 8:03 PM Page 3



# ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ ర్యాలీ

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నాగరాజు

కడప మే 20 (తరణం విలేకరి)ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మే నెల 3వ ఆదివారం హెచ్ఐవి/ ఏ.ఐ.డియస్ తో చనిపోయిన వారిని గుర్తుచేసుకుంటూ ర్యాలీ ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు , అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్. రవిబాబు డాక్టర్ ఉమామహేశ్వర రావు జిల్లా అధికారులందరూ, జిల్లా ఎయిడ్స్ మండలి డిస్టిక్ టీం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయం నుండిఐ.టి.ఐ గాంధీ సర్కిల్ విగ్రహం వరుకు జరిగింది .ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశము అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వుత్తుల సంస్మరణ దినం 2024 “మనం హెచ్. ఐ. వి /ఎయిడ్స్ తో చనిపోయిన వారిని గుర్తుకు చేసుకుంటూ వారి పట్ల ప్రేమ మరియు సంఘీభావం తెలియచేద్దాం. వారి కుటుంబ సభ్యుల బాధను నయం చేద్దాం..” నిశబ్ద ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హెచ్.ఐ.వి./ఎ.ఐ.డి.యస్ నివారణకు అందరమూ చెయ్యి చెయ్యి కలపల్సాన ఆవశ్యకతను తెలియ చేసారు .అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్స్ రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెచ్ ఐ వి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ర్యాలీ అనంతరము జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్ ప్రతిజ్ఞ అందరి చేత చేపిస్తూ సాంఘీభావం తెలియచేయడం జరిగింది హెచ్ఐవి నిర్మూలన ప్రతిజ్ఞ కార్యక్రమం లో డిస్టిక్ సూపర్వైజర్ ప్రసాద్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు డాక్టర్ ఉమామహేశ్వర రావు డి.ఐ.ఓ డాక్టర్ సశిభుషణ్ రెడ్డి డిటపి.ఎమ్ఓ , మనోరమ ఆఫీసర్ డిస్టిక్ట్ మలేరియా ఆఫీసర్ , డాక్టర్ హబిదుల్ల మెడికల్ ఆఫీసర్, డాక్టర్ గురువయ్య, డాక్టర్ ప్రసాద్ రెడ్డి, ఉష రాణి సిఎస్సి , వైద్య శాఖా సిబ్బంది, ఎం ఏ సి పి స్టాఫ్ అష, ఏఎన్ఎం (యు పి ఎస్ సి) మరియు స్వచ్ఛంద సంస్థలు.టి.ఐ.యన్.జి.ఓ ప్రజాప్రతినిధులు పాజిటివ్ నెట్వర్క్,ఏ.అర్.టి. సెంటర్స్, వై.అర్.జి కేర్, యల్.డయూ, వి.హెచ్.యస్,యస్.ఏ.ఏ.టి.హెచ్ఐ పాల్గున్నారు మరియు విజయవంతం చేయడం జరిగింది.



# రైతులు లోతు దుక్కులు చేసుకొంటే బెట్ట పరిస్థితులను పంట తట్టు తొంటుంది.

### సబ్సిడీ వేరుశనగ కాయలు కోసం రైతులు ఆర్బికే లో వివరాలు నమోదు చేసుకువాలి.
### సబ్సిడీ తో జనుము, జీలుగ విత్తనాలు.
### మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్.



మదనపల్లి మే 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఐదు మడకల తో లోతు దుక్కులు చేసుకొంటే బెట్ట పరిస్థితుల ను వేరుశెనగ పంట తట్టు కొంటుందని మదనపల్లి మండల మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ లోతు దుక్కులు చేసుకోవాడం ద్వారా వర్షాలు కురిసిన సమయం లో నీరు భూమి లోకి బాగా ఇంకి, తేమ శాతం పెరుగు తుందని వివరించారు. త్వరలోనే సబ్సిడీ వేరుశనగ కాయలు కోసం రైతులు ఆర్బికే లో వివరాలు నమోదు చేసుకువాలని, ఇందు కోసం త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామన్నారు. మదనపల్లి మండలం లో 2500 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం ఉంటే గత ఏడాది 2 వేల హెక్టార్లలో సాగు జరిగిందని, ఈ ఏడాది సాగు విస్తీర్ణం మరికొన్ని హెక్టార్లు తగ్గే అవకాశం ఉందన్నారు. మండలానికి కె 6 రకం 1680 క్వింటాళ్ళు, లేపాక్షి రకం 73 క్వింటాళ్ళు కేటాయింపులు జరిగాయిని చెప్పారు. వచ్చిన స్టాక్ నిల్వ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అదే విధంగా ఆర్బికె ల ద్వారా జనుము, జీలుగా సబ్సిడీ తో రైతుల కు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. కె6 రకం వేరు శనగ కాయలు 40 శాతం సబ్సిడీ తో కిలో 57 రూపాయలు ప్రకారం 30 కిలోలు 1710 రూపాయలు ప్రకారం రైతులకు పంపిణి చేయడం జరుగు తుందన్నారు. అలాగె లేపాక్షి రకం 30 కిలోల బస్తా 1556 రూపాయలు అందజేస్తామని చెప్పారు.

# రాబోయే టీడీపీ విజయం ప్రతీ కార్యకర్తదే

ఒంటిమిట్ట మే 20 తరణం విలేఖరి జూన్ 4వ తేదీన వెలువడే సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయ దంకా మోగిస్తుందని,ఈ విజయం ప్రతి కార్యకర్తకే దక్కుతుందని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. సోమవారం కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం మండల నాయకులు గజ్జల నరసింహారెడ్డి, కాంట్రాక్టర్, టిడిపి నేత ఎస్ వి రమణ, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఒంటిమిట్ట మండలం టిడిపి ఇన్చార్జి సుగవాస శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్ హాజరయ్యారు. వారికి శాలువ కప్పి పుష్పమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఇలాంటి సమావేశమును ఎలక్షన్స్ కు నాలుగు లేదా ఐదు నెలల ముందు నిర్వహించుకోవాల్సి ఉండేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆదేశాల మేరకు రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బయలుదేరి దిగాల్సి వచ్చిందన్నారు. పార్టీ కార్యకర్తలను నమ్మి ముందుకు వెళ్ళమన్నారు. వారే నీకు గెలుపు మార్గాన్ని ఏర్పాటు చేస్తారని చెప్పారన్నారు. సమయాభావం లేక ప్రతి గ్రామములో నేను తిరగలేకపోయినప్పటికిని, కొన్ని గ్రామాలలో అభ్యర్థి తెలియకపోయినప్పటికిని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తన ఎలక్షన్లు గా భావించి, ఎలక్షన్లను భుజాన వేసుకుని గెలుపు కోసం కృషి చేశారని అన్నారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ విధంగా భావించి ఎలక్షన్లలో అందరూ పని చేయడం వల్లనే మనం విజయాన్ని అందుకోబోతున్నామని అన్నారు. ఫలితాల అనంతరం ప్రతి ఓటరును, ప్రతి కార్యకర్తను కలవాల్సిన బాధ్యత తనపై ఉందని, దానికి అనుగుణంగా ప్రతి కార్యకర్తలను కలుస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు రాజంపేట నియోజకవర్గంలో ఏవైతే చేస్తామని హామీ ఇచ్చారు అవి అన్ని చేయదానికి శక్తివంతనా లేకుండా కృషి చేస్తామన్నారు. రాబోయే రెండు సంవత్సరాల లో జరిగే స్థానిక ఎన్నికలలో కూడా టిడిపి ఘనవిజయం సాధించేలా కృషి చేద్దామని అన్నారు.రాబోయే విజయం మీ అందరి సమిష్టి కృషిగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా రక్త ధనం, అన్నదానం.

### అభిమానల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు జూనియర్ ఎన్టిఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్. సేవా కార్యక్రామాలను ఎప్పుడు ముందుంటామని వెల్లడి.

మదనపల్లి మే 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అద్భుత నటనతో అభిమానుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుని, తెలుగు సినీ పరిశ్రమ లో వర్ధమాన హీరోల్లో ఒకరుగా గుర్తింపు పొందిన యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) జన్మదిన వేడుకలను సోమవారం సేవా కార్యక్రమాలతో మదనపల్లె జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ (టెంపర్ రాజేష్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టడం తో పాటు అభిమాన కథా నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక టౌన్ బ్యాంకు సమీపంలో గల మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంకు నందు రక్తదాన శిబిరం ఏర్పాటు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు స్వచ్ఛందంగా పెద్దఎత్తున రక్తదానం చేశారు. అదేవిధంగా బసిని కొండ నందు గల కూరపర్తి సాయి చైతన్య స్రవంతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నందు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాజేష్ మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర రంగం లో విలక్షణ నటనతో అభిమానుల హృదయాలను కొల్లగొట్టిన కదా నాయకుడు జూనియర్ ఎన్టీఆర్ అన్నారు. ఇటు నటన, అటు సేవా కార్యక్రమాలతో కోట్లాదిమంది ప్రజలు అభిమానాన్ని ఎన్టీఆర్ సొంతం చేసుకున్నారని కొనియాడారు. తాము సైతం అభిమాన కథానాయకుడి ని ఆదర్శంగా తీసుకుని అయన అడుగు జాడల్లో సేవా కార్యక్రమాలకు ముందుంటామని చెప్పారు. బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ మదనపల్లి అధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ తమ అభిమాన కదా నాయకుడి పుట్టినరోజు కు ప్రతి యేటా అనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 50 మంది ముందుకొచ్చి రక్త దానం, విద్యార్థులకు అన్నదానం చేయడం పట్ల వారి సేవా బావాలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో మరింత ఆదర్శవంతంగా సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరుతూ జూనియర్ ఎన్టీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాణాపాయ పరిస్థితుల్లో అత్యవసర మైన వారికి రక్తదానం చేయడంలో ఎప్పటికి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ముందుంటారన్నారు. ఆయన సేవాస్ఫూర్తిని యువత అనుసరించడం శుభ పరిణామని పేర్కొన్నారు. కాగా రెండు కాళ్ళు లేని చాంద్ బాషా అనే దివ్యాంగుడు ప్రతి సారి రక్త దానం చేస్తూ యువత కు ఆదర్శం గా నిలచాడు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు రవి ఆర్ఎస్, టెంపర్ గణేష్, కార్యదర్శి రెడ్డిరాజా (టెంపర్ రెడ్డి), షేక్ మహబూబ్, చాంద్ బాషా, శబరి, నవీన్, శ్రీనాథ్, శ్రీనివాసులు, వేణు గోపాల్ మరియు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# ఛత్తీస్‌గఢ్ లో ఎదురుకాల్పులు జవాను మృతి



ఛత్తీస్‌గఢ్ లో ఎన్‌కౌంటర్ జరిగింది. ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య సోమవారం ఉదయం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి..

ఈ కాల్పుల ఘటనలో ఓ జవాను మృతి చెందగా.. మరో జవానుకు గాయాలయ్యాయి. ఛత్తీస్‌గఢ్ – ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో స్పెషల్ ఫోర్స్ అధికారులు యాంటీ నక్సల్ ఆపరేషన్ నిర్వహించారు. అడవిలో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో వారికి మావోయిస్టులు తారసపడ్డారు.ఈ క్రమంలో పోలీసులు, మావోల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల ఘటనలో సీఆర్‌పీఎఫ్ జవాన్ మృతి చెందగా.. మరో జవాన్‌కుతీవ్రగాయాలయ్యాయిఆయన్ని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జవాను పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం అటవీ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది..

# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలతో నడవాలి

### కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి




కర్నూల్ : మే 20 తరుణం బ్యూరో న్యూస్పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలతో నడవాలి సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు బి. రామాంజనేయులు, పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనం నందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు సి. గోవిందు అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా ప్రజాసేవకు అంకితమై, ఆడంబరాలకు, ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ఆరు దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. సుందరయ్య 17 ఏళ్ల వయసులోనే గాంధీ బ్రిటిష్ వాళ్ళకి వ్యతిరేకంగా ఇచ్చిన పోరాట పిలుపునందుకొని జైలుకు వెళ్లారు. ఒక భూస్వామ్య కుటుంబంలో పుట్టి తన భూమిని భూమిలేని నిరుపేదలకు పంచారు. నెల్లూరు జిల్లా అలగానిపాడు తన సొంత గ్రామంలో దేశంలోనే మొట్టమొదటిగా భూస్వాములకు వ్యతిరేకంగా కూలి సంఘాన్ని స్థాపించారు. సుందరయ్య తన సొంత కుటుంబంలోనే కులవివక్షత పోవాలని చిన్ననాడే పోరాడారు. దక్షిణ భారతదేశంలోనే కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన అగ్రనేత సుందరయ్య అన్నారు . 1952లో పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడిగా సుందరయ్య వ్యవహరించిన తీరు అప్పటి ప్రధాని నెహ్రూ ని మంత్రముగ్ధున్ని చేసింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడాలని అనేక పోరాటాలు చేశారు. అందులో భాగంగానే ఆనాడు విశాలాంధ్రలో ప్రజారాజ్యం పుస్తకాన్ని రచించి కేంద్ర, రాష్ట్ర అధికారాలు ఎలా ఉండాలని నిర్వహించారు. ప్రజా ప్రాతినిధ్య సభలకు ఎన్నికైన సందర్భంగా ధనానికి దాహానికి అవకాశం ఇవ్వని మహోన్నతమైన వ్యక్తి సుందరయ్య అన్నారు. నేడు ఎన్నికలు వ్యాపారపరమై కార్పొరేట్ శక్తులు డబ్బులతో సీట్లు కొని ఓట్లు కొని అందలం ఎక్కుతున్నారు. నిన్న జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యాయులు తమ ఇళ్ళ ముందు ఓట్లు అమ్మబడవు అనే ప్లెకార్డులు పెట్టడం నేటి దర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాముడు, లక్ష్మీనరసయ్య, రాఘవరెడ్డి, మూర్తి పార్టీ కార్యకర్తలు ఇస్మాయిల్, తిమ్మప్ప, ఆటో రాజు, సుభాన్, చేనేతలక్ష్మన్న, మహిళలు శివలక్ష్మి, రంగ లక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

# జిల్లా మరియు మహిళా కారాగారాల సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షుడు శ్రీ ఎన్. శ్రీనివాస రావు



కర్నూల్ మే 20 తరణం బ్యూరో న్యూస్ జాతీయ, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షుడు ఎన్. శ్రీనివాస రావు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కు సంబందించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్. మనోహరు పంచలింగాల గ్రామం నందు గల జిల్లా జైలును మరియు మహిళా జైలును సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి ఖైదీల వివరాలను సంబందిత జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు మరియు వారికి అందించే భోజన సదుపాయాలను స్వయంగా పరిశీలించి, పర్యవేక్షణ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలతో మాట్లాడటానికి వచ్చే వారికి మాట్లాడే సదుపాయాన్ని పరిశీలించారు. ఉన్నత న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటుచేసిన చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ ద్వారా అందిస్తున్న మెరుగైన ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జిని విడని వరదా..నాలుగు కోట్లు వృధా

## రహదార్ల మునకతో నరకం చూస్తున్న ప్రజానీకం

## అడుగడుగునా ట్రాఫిక్ జాములతో

## నిత్యం సతమతం..చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి



శేరిలింగంపల్లి, మే 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆకాశాన్ని అంటే బహుళంతస్తుల సముదాయాలు, ఆపార్టుమెంట్లకు అడ్డగోలుగా అనుమతులు..వెరసి ఆ ఉత్సాహం నేపథ్యంలో భారీగా పెరిగిపోతున్న జనాభాకు తగ్గ మౌలిక సదుపాయాల కల్పనను అధికారులు గాలికి వదిలేశారు. మరోపక్క పెద్దఎత్తున నాలాలు, చెరువులు కబ్జా అవుతున్నా ఆటు అధికార యంత్రాంగం, ఇటు ప్రజాప్రతినిధుల చోద్యం చూస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఆక్రమణలకు అడ్డే లేకపో యింది. ఫలితంగా శేరిలింగం పల్లి నియోజకవర్గాన్ని చిన్నపాటి వర్షాలు సైతం అత లాకుతలం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ మార్గాలు మూసుకుపోయి జనానికి నరకం చూపిస్తున్నాయి.నిత్యం వేలాది సాఫ్ట్వేర్ నిపుణులు ఉపయోగించుకునేప్రధాన రహదారి లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా సాగే మార్గం. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి గోపీ చెరువు, చాకలి చెరువు నుంచి వరద, మురుగు ఏకమై పోటెత్తడంతో బ్రిడ్జి ప్రాంతమునిగిపోయింది. వరద ఉధృతి పెరిగి రెండు రోజులు గా రాకపోకలు నిలిచిపోయా యి. మరి కొన్నాళ్లు ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా లింగంపల్లి బ్రిడ్జి ముందు నాలాలో చెత్తాచెదారం తీయడానికి సైతం ఆస్కారం లేకుండా ఓ వ్యక్తి అడ్డంగా ఆక్రమించి శ్లాబ్ నిర్మాణం చేశారు. ఆయన గతంలో జీహెచ్ఎంసీలో పనిచేసిన వ్యక్తి కావడంతో చందానగర్ సర్కిల్ అధి కారులు దన్నుగా నిలిచారు. అలాగే లింగంపల్లి, తారానగర్ ప్రాంతంలో నాలా ఆక్రమణను పట్టించు కోకపోవడం కూడా లింగంపల్లి అండర్ బ్రిడ్జి మునిగిపోవడానికి కారణమవుతోంది. రైల్వే అండర్ బ్రిడ్జి పనులలో నాణ్యత లేకపోవడం గత నాలుగు సంవత్సరాలుగా చిన్నపాటిగా వర్షంతో బ్రిడ్జి కింద నీరు చేరటం వలన పాపిరెడ్డి నగర్, రాజీవ్ గృహకల్ప, నుండి వెళ్లే ఉద్యోగులు, డైలీ కార్మికులు, చాలా ఇబ్బందులు పడుచున్నారు. వర్షం నీరు వెళ్ళుటకు శాశ్వతమైన ప్రణాళికలు రూపొందించుటలో నాయకులు, జిహెచ్ఎంసి అధికారులు అవగాహన రాహిత్యంతో నాలుగు కోట్లతో బాక్స్ టైప్ మురుగు కాలువ నిర్మాణం అన్నారు ఇదేనా, 15 మీటర్ల మాత్రమే నిర్మాణం చేపట్టారు. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో చాలామంది ప్రజలు ఇక్కడా నుండి రాకపోకలు చేయుటకు తీవ్రమైన ఇబ్బందులను గురవుచున్నారు ఈ బ్రిడ్జికీ మరో పక్కన ఎనిమిది ఇంచుల సిమెంట్ కాంక్రిట్ తో ఎత్తుగా హైట్ లేపినట్టులైయితే వర్షం నీరు ఇక్కడ నిలవకుండా వెల్లుటకు సదుపాయం కలుగుతుంది ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని మదర్ సేవ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఘణంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు

### ఫౌండర్ సంఘము..చైర్మన్ పాలా కోటేశ్వరరావు



మదనపల్లి, మే 20 (తరణం ప్రతినిధి):శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని పురస్కరించుకొని చందానగర్ హుడా కానీలో వెలసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవాలు ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం ఫౌండర్ చైర్మన్ పోలా కోటేశ్వరరావు సంఘము సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవాలు మహిళాల సహకారంతో భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సుప్రభాతం, పూజలు, అభిషేకము నిత్యకైంకర్యము, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, అమ్మవారి కీర్తనలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో ప్రాకారోత్సవ ము, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. ఈ జయంతి మహోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవీ అమ్మవారి కృపా కటాక్షానికి పాత్రులయ్యారు. అలాగే శనివారం సుప్రభాతం, కన్యకలు, దంపతులచే గంగ తెచ్చుట, స్వస్తి వాచనం, కలశస్థాపన, నవగ్రహ పూజ, అమ్మవారికి పంచామృతా భిషేకం, విశేష అలంకారం, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, మృత్యుంజయ హెూమం, వాసవీ మాత మూలమంత్ర హెూమం, పూర్ణాహుతి, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద

వినియోగం, ఆర్యవైశ్య దేవాలయంలో ఆరు వందల మందికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవిని ప్రత్యేక అలంకారములతో అంగరంగ వైభవంగా జయంతి ఉత్సవాలు జరిగాయి అని చైర్మన్ పోల కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభచాటిన క్రీడాకారిణికి కృష్ణంరాజు ఆర్థిక సహాయం

ఖానాపూర్ 20(తరణం బ్యూరో )ఖానాపూర్ మండలంలోని మారుమూల సింగపూర్ గ్రామానికి చెందిన నాగలక్ష్మి బక్సింగ్ పోటీలో సత్త చాటింది ఆర్థికంగా ప్రోత్సహించి మరింత ప్రతిభ కనబరిచేందుకు ఖానాపూర్ వాస్తవ్యులు మాజీ మంత్రి వ్యక్తిగత సహాయకులు కృష్ణంరాజు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన కిక్ బాక్సింగ్ కిట్ 12000 విలువగలది తన మిత్ర బృందం ద్వారా అందజేశారు సింగపూర్ వాసి కర్కురి గంగమణి లక్ష్మణ్ దంపతుల కూతురు నాగలక్ష్మి (15) జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది, నిరుపేద కుటుంబంలో జన్మించిన పట్టుదలతో జిల్లా,రాష్ట్ర స్థాయిల నుండి జాతీయ స్థాయికి ఎంపికైంది, ఈ నెల 21 వ తేదీ నుంచి పూణే లో ప్రారంభమయ్యే జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు హాజరు అయ్యే అవకాశం దక్కింది,పేద కుటుంబం కావడం తో పాల్గొనడానికి ఆర్థికగా ఇబ్బందులు పడుతుంది,ఈ విషయం తెలుసుకున్న కృష్ణంరాజు తన వంతు గాడ్ కె ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని క్రీడాకారిణి ప్రశంసించారుభవిష్యత్తులో కూడానాగలక్ష్మి అన్నీ విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులు భీమన్న, రాము , సాకేత్, సురేష్, శ్రీనివాస్,శ్రీను, శ్రీకాంత్, రవీందర్, రాజన్న, సతీష్, ప్రమోద్ హారీష్ తదితరులు పాల్గొన్నారు



## నిరంతర స్లాట్ బుకింగ్ అభినందనీయం జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోవింద నాయక్



ఖానాపూర్ మే 20(తరణం బ్యూరో ) గత ప్రభుత్వంలో సదరం స్లాట్ బుకింగ్ ఆంక్షలు విధించడంతో అంగవైకల్యంకల వికలాంగులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సౌలభ్యం కోసం నిరంతర స్లాట్ బుకింగ్ చేయడం అభినందనీయమని నిర్మల్ జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాణావత్ గోవింద నాయక్ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు ఈ ప్రక్రియ ద్వారా అనేక రకాలుగా అంగవైకల్యం పొందిన వ్యక్తులు సులువుగా ఎక్కడికక్కడే స్లాట్ బుకింగ్ చేసుకొని సర్టిఫికెట్ పొందవచ్చునని అన్నారు తద్వారా ప్రభుత్వపర సహాయానికి అర్హులవుతారని అన్నారుమంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు

## ఘనంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు 50 వ జన్మదిన వేడుకల్లోపాల్గొన్న..రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

### జర్నలిస్ట్..బి.కృష్ణ

పఠాన్ చేరు, మే 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపల్ చెందిన డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ఘనంగా 50వ జన్మదిన వేడుకలు పీఎంజి గార్డెన్ ఫామ్ హౌస్ తెల్లాపూర్ లో నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలో పాల్గొని జననాయకుడు శ్యామ్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..శ్యామ్ రావు గురించి వివరిస్తూ ఉన్నత మనిషి, ఉత్తమ మనిషి, ప్రజల పట్ల అంకితభావం గల నిఖార్సైన నాయకుడు, ఆపదలో ఆపద్బాంధవుడు, దారి చూపే బాటసారి, న్యాయపక్షపాతి, ధర్మ ధురందరుడు, అన్నా అని పిలిస్తే అక్కున చేర్చుకునే అనుజుడు, పరిపాలనలో తల్లిదండ్రులను మరిపించే మనుజుడు, మనుషులలో తారతమ్యాలు చూడని ప్రియతమ నాయకుడు, ప్రజల శ్రేయస్సు కొరకు పనిచేసే రాజకీయ నాయకుడు, కష్టమని వస్తే సహాయం చేసే సహాయకుడు, తన పట్ల చూపే అభిమానానికి స్నేహితుడు అలాంటి మా జనహృదయనేత 50వ జన్మదిన సందర్భం మాకు పండుగ లాంటిది. ఇంకా ఇంకో 50 ఏళ్లు ఇలాగే దృఢంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అదే విధంగా శతజయంతి ఉత్సవాలను జరుపుకోవాలని ఆ బాగంతుణ్ణి కోరుకున్నారు. రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా నాయకుడిగా చరిత్రలో చిరస్మరణీయంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్రం ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు కృష్ణ, ప్రముఖ బిల్డర్ శ్రీనివాస్ రాజు ముదిరాజ్, ఐలేష్ యాదవ్, డిసిసిఐ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎల్ జనార్దన్, న్యాలకల్ మండల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ రమేష్, మెటల్ కుంట గ్రామ సర్పంచ్ రాజు, రాయుడు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని పర్స శ్యామ్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వివాహ శుభాకాంక్షలు తెలిపిన..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, మే 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చౌటకూరి బలరెడ్డి, కౌన్సిలర్ బిజిలి రాజు, కొల్లూరు చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, సీనియర్ నాయకులు కాటా రాజు గౌడ్, చంద్రశేఖర్, అనిల్, చౌటకూరి మైపాల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### జోనల్ కమిషనర్..స్నేహ శబరీష్

శేరిలింగంపల్లి, మే 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రస్తుతం ఎండాకాలం కొనసాగుచు న్నప్పటికీ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు యావత్ గ్రేటర్ హైదరాబాద్ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని, ఎందుకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం కూడా మినహాయింపేమీ కాదని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఈ మేరకు జోనల్ కార్యాలయం పరిధిలోని అధికారులతో సమావేశ మందిరంలో ఆమె అత్యవసర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలునగరంతో పాటు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం పరిధిని సైతం అతలాకుతలం చేస్తున్నాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాట నిజమేనని ఆమె అంగీకరించారు. ఇది ఒక విధంగా ప్రకృతి విపత్తు అని, ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు సాగి ఇబ్బందుల పాలవుతున్న ప్రజలకు చేయూతనందించా ల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా మురికి వాడలు, లోతట్టు ప్రాంతాలు, రాజీవ్ గృహ కల్పాలాంటి నిరు పేదలుండే ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు రావడం, రోడ్ల పైన ఇతర ప్రాంతాలలో నీరు నిలిచి ఉండడంవల్ల పరి శుభ్రమైన తాగునీరు అందదని, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని సంబంధిత యంత్రాంగం ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ విభాగం, లా అండ్ ఆర్డర్ పోలీసు వ్యవస్థ, ఆర్డీవో, హైదరాబాద్ జలమండలి, విద్యుత్ శాఖ, హెచ్ ఆర్డిసిఎల్, ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. లోతట్టు ప్రాంతాలలోని నీటిని ఎప్పటికప్పుడు నాలాలలోకి ఇతర ప్రదేశాలకు తరలించడంతో పాటు విద్యుత్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలు విద్యుత్ షాక్కు గురికాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ఆదేశించారు.



21.05_Thur-Tharanam 1-8.qxd 5/20/2024 8:03 PM Page 5



# బచ్చుకుంట ఎఫ్టిఎల్ లో కబ్జాలు..పట్టించుకోని మూడు ప్రభుత్వ శాఖలు



శేరిలింగంపల్లి, మే 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్ పెట డివిజన్ పరిధిలోని బచ్చుకుంట ఎఫ్ టిఎల్ లో అనుమతులతో కూడిన అక్రమ నిర్మాణం అని గతంలో ప్రజల ఫిర్యాదు మేరకు జిహెచ్ఎంసి అధికారులు పిల్లర్స్ ను తొలగించారు. కానీ ఇప్పుడు అక్రమ కట్టడం మళ్ళీ స్లాబు వేసినారు, ఇరిగేషన్, రెవెన్యూ జిహెచ్ఎంసి అధికారుల సమన్వయ లోపంతో చెరువులు, కుంటలు అక్రమార్కులు చరబట్టి కుంటలను కబ్జా చేస్తున్నారు.గతంలో హాఫీజ్ పెట డివిజన్ పరిధిలోని బచ్చుకుంట పూర్తిగా ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్నటువంటి స్థలానికి జిహెచ్ఎంసి సర్కిల్ 21 ఏసీపీ అనుమతులు జారీ చేయడం జరిగింది. అప్పుడు ప్రజల ఫిర్యాదుల మేరకు అనుమతులు క్యాన్సల్ చేస్తున్నామని చెప్పి ఈ అక్రమ కట్టడాన్ని పిల్లర్స్ స్టేజీలో డిమెంటల్ చేశారు. అక్రమ కట్టడంపై ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా కానీ ఇరిగేషన్ శాఖ ఏఈ, డీఈ ఈఈ లు పట్టించుకోవడం లేదు రెవెన్యూ అధికారులైతే ఇక్కడ తొంగి చూడడం లేదు చెరువులు, కుంటలు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు అంటే దానికి కారణం అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే ప్రజాధనం వృధా చేస్తూ ప్రభుత్వ భూములు ప్రైవేటుపరం అవుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు, ఈ అక్రమ కట్టడంపై లోతుగా పరిశీలించి దీనికి కారణమైనటువంటి అధికారుల పైన కూడా చర్య తీసుకుని అక్రమ కట్టడాన్ని నిలిపివేయగలరని పత్రికల ద్వారా జోనల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ లను కోరారు. రాబోవు తరాలకు చెరువులు, కుంటలు ఉంటే బాగుంటుంది కానీ అధికారుల పుణ్యమా అని ఇప్పుడే ప్రతి చెరువు కుంట మాయమైతుంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదు. వెంటనే పరిశీలించి చర్య తీసుకోగలరని ప్రజల తరపున అధికారులకు విజ్ఞప్తి చేసిన మిద్దెల మల్లారెడ్డి.

# నేతాజీనగర్ కాలనీలో మురుగునీరు సమస్యను పరిష్కారం

## నేతాజీనగర్ కాలనీ అధ్యక్షులు..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీనగర్ కాలనీ లోని నాళాలు చెత్తా చెదారంతో నిండిపోయి మురుగునీరు కాలనీలోని ప్రజల ఇళ్లల్లోకి వస్తున్నాయి. మురుగు నీరు ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే సమాచారం అందుకున్న కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ సత్వరమే జలమండలి అధికారులకు సూపర్వైజర్ సురేష్ కుసమాచారం అందించి తద్వారా సిబ్బందిని పిలిపించి నాలాలలో ఉన్న చెత్తాచెదారం తీయించి మురుగునీరును నాళాల ద్వారా వెళ్లే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకున్నారు. కాలనీలోని పలు సమస్యలను పరిష్కరించారు. కాలనీలోని సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన జలమండలి సూపర్వైజర్ సురేష్ కు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక కన్ఫ్యూజన్ పార్టీ..చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి, మే 20 (తరణం ప్రతినిధి):దేశం రాజధాని ఢిల్లీలో ఐదవ విడతలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చేవెళ్ల బిజెపి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..చేవెళ్ల పార్లమెంటు ప్రజలు అసెంబ్లీ ఎన్నికలతో సంబంధం లేకుండా మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వైపు పార్టీలకతీతంగా మొగ్గు చూపారు. డిపాజిట్లు రాని అసెంబ్లీలలో ఇప్పుడు భారీ మెజారిటీ వస్తుంది. రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి 31శాతం దళితులు ఉన్న రాయ్ బరేలిలో అవకాశం ఇవ్వకుండా గాంధీ కుటుంబానికి రిజర్వ్ చేసుకున్నారు అని అన్నారు.లిక్కర్ స్కామ్ లో ప్రమేయం ఉన్న ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితను అరెస్టు చేయమని అరిచి గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అదే లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు మద్దతు ఇవ్వడం హాస్యాస్పదం అని అన్నారు.

# ఆంధ్రాలో తెలుగుదేశం కూటమి గెలుపు సీఎంగా చంద్రబాబు నాయుడే



నిర్మల్ మే 20(తరణం బ్యూరో ) ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి గెలిచి,ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండా జి సాయి ప్రసాద్ అన్నారు అవినీతి అక్రమాలతో పాటు దోచుకొని కోట్లకు పడగెత్తి అవినీతి రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అనగదొక్కారని ఆరోపించారు మూడు రాజధానులు అంటూ ఆంధ్రప్రదేశ్ను ముక్కలు చేయడం తప్ప జగన్ ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదనిఅన్నారు గడచిన ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుచంద్రబాబు నాయుడు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బిజెపి కూటమిల ఆధ్వర్యంలో అత్యధిక ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు గెలిచి ఆంధ్ర రాష్ట్రాన్ని తిరిగి చంద్రబాబు హాయంలో అమరావతి పక్కఓ క్కా రాజధాని తో పాటు దేశంలోనే నెంబర్ వన్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్ద గల సత్తా కూటమికుందని ప్రజల గమనించి జగన్ ప్రభుత్వాన్ని దించడానికి ప్రజలంతా కూటమికి ఒకటి ఇచ్చారని జోష్యం చెప్పారు తిరిగి తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని విస్తరింపజేసి తెలుగుదేశం పార్టీకి గత వైభవం కలిగే రోజులు త్వరలో ఉన్నాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కొండా జి సాయి ప్రసాద్ అన్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ ప్రతిష్టతకు క్యాడర్ తయారైందని తెలిపారు

# వరి ధాన్య కేంద్రాల పరిశీలన

## ఆర్ఐ గంధం రాజేశ్వర్



ఖానాపూర్ మే 20(తరణం బ్యూరో ) పై అధికారుల ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన వర్షాధారం వల్ల ఆగిపోయిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తిరిగి ప్రారంభించిన దశలో రైతులకు ఇబ్బందులు కలక్కుండా మెలిగేందుకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం రాజేశ్వర్ పరిశీలించారు. ఖానాపూర్ మార్కెట్ యార్డ్. ప్రాథమిక వ్యవసాయ శాఖ ద్వారా కొనుగోలు చేసే సత్తెనపల్లి సూర్జాపూర్, ఐ కె పి ద్వారా తదితర ప్రాంతాల్లోని రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే సహరించాలని కేంద్రాల సిబ్బందిని ఆర్ ఐ రాజేశ్వర్ ఆదేశించారు ఈ మేరకు ధాన్యం కేంద్రాలరిపోర్టును స్థానిక తాసిల్దార్ మామిడి శివరాజు ఆర్ డి వో జిల్లా కలెక్టర్లకు నివేదించారు

# బిజెపి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డితోకలిసి ప్రచారంలో పాల్గొన్న.. కసిరెడ్డి భాస్కరరెడ్డి



శేరిలింగంపల్లి, మే 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కసిరెడ్డి భాస్కరరెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జిగావరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా, పాలకుర్తి ఇంచార్జిగా బిజెపి రాష్ట్ర పార్టీ నియమించింది. మే 27న ఈ ఎన్నిక జరుగనుంది. గతంలో వరంగల్ ఉప ఎన్నిక, మహబూబ్ నగర్ ఉప ఎన్నిక, రాజరాజేశ్వరీనగర్, బెంగలూరు, నారాయణపేట, వికారాబాద్ ఎన్నికల్లో కూడా పని చేసిన కసిరెడ్డి భాస్కరరెడ్డిని తిరిగి ఎమ్మెల్సీ ఎన్నికలో ఇంచార్జిగా నియమించడాన్ని బిజెపి శ్రేణులు స్వాగతించాయి. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మా భూముల జోలికొస్తే ఖబడ్దార్

## కడపాయపల్లి దళితుల హెచ్చరిక
## పెత్తందార్లకు కొమ్ము కాస్తున్న అధికారులు
## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వెంకట శివ






కడప,మే 20(తరణంవిలేకరి) సిద్ధవటంతమ పూర్వీకుల నుంచి మా అనుభవం లో ఉన్న భూముల జోలికొస్తే ఖబడ్దార్ అని సిద్ధవటం మండలం కడపాయపల్లి దళితులు అధికారులను హెచ్చరించారు.దౌర్జన్యంగా 55 కుటుంబాలకు చెందిన భూములను అగ్రవర్ణాల వారికి అప్పగించేందుకు సిద్ధవటం రెవిన్యూ అధికారులు, పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారని మండిపడ్డారు.తమ భూములు తమకు అప్పగించకుంటే ఆత్మహత్య లే శరణ్యమని వాపోయారు.సోమవారం సిద్ధవటం మండలం లింగం పల్లి పొలంలోని సర్వే నెంబర్లు 126,127/2,141/2 లోని 16.11 ఎకరాలను లబ్దిదారులతో కలిసి సిపిఐ,దళిత హక్కుల పోరాట సమితి,ఏపి మహిళా సమైఖ్య, వ్యవసాయ కార్మిక సంఘం,గిరిజన సంఘం,ఏఐవైఎఫ్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎన్.వెంకట శివ మాట్లాడుతూ 16.11 ఎకరాల భూమిని కడపాయపల్లి దళితులు 50 సంవత్సరాలు గా సాగు చేసుకుంటున్నారని తెలిపారు.తదుపరి వారి వారసులు ఈ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు.ఈ భూమి ధరలకు రెక్కలు రావడం తో అగ్రవర్ణాల కన్ను పడిందన్నారు.నిరుపేద దళితుల భూములను రక్షించాల్సిన సిద్ధవటం మండల రెవెన్యూ అధికారులు, పోలీసులు కబ్జాదారుల కు వత్తాసు పలకడం దుర్మార్గమన్నారు.కడప కు చెందిన వారికి ఇక్కడి భూమిపై హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు.దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె.మునెయ్య మాట్లాడుతూ ఎంతో కష్టపడి 50 ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న దళితుల భూముల్లో దిగి కంచె పాతించేందుకు అధికారులు ఎందుకు ఉత్సాహం చూపిస్తున్నారని నిలదీశారు.ఒక వైపు ఎలక్షన్ కోడ్ ఉన్నా, ఆదివారం అయినా సరే అధికారులు ఈ భూమి వద్దకు రావడం తగదన్నారు.దీనిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తహశీల్దార్ 25 ఏళ్ళు అనుభవం ఉన్నట్లు సర్టిఫికెట్ ఇచ్చారని తెలిపారు.కడపాయ పల్లి కి చెందిన బాధితురాలు జడ.నర్సమ్మ మాట్లాడుతూ తమ భూములు తమకు దక్కకుండా చేస్తే ఆత్మహత్య లే శరణ్యమని వాపోయారు.అనంతరం జెండా అంజయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఆర్డీవో తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పిమల్లికార్జున, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బ్రహ్మం, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు భాగ్యలక్ష్మి, ఏఐవైఎఫ్ నాయకులు నాగార్జున, సిపిఐ నాయకులు ఓబుళయ్య,పెద్ద ఎత్తున కడపాయ పల్లి దళితులు, మహిళలు పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ కడప జిల్లా కార్యదర్శి బి.హరి ప్రసాద్ ఫోన్ లో దళితులకు సంఘీభావం భావం ప్రకటించారు.దళితులకు అండగా ఉంటానని తెలిపారు.అలాగే సిపిఎం అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్, సిద్ధవటం మండల కార్యదర్శి పి.సురేష్ బాబు దళితులను పరామర్శించి,తమ పూర్తి మద్దతు ఉ ఒంటుందని కడపాయ పల్లి దళితులు భరోసా ఇచ్చారు

21.05_Thur-Tharanam 1-8.qxd 5/20/2024 8:03 PM Page 6



# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి..

### మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలి.. నీటి పరీక్షలు నిర్వహించి నాణ్యమైన నీటిని అందించాలి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన ..జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు మే 20(తరణం బ్యూరో )వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో వేసవిలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన చర్యలపై వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో వేసవికాలం దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు, కందుకూరు, కావలి, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని నిల్వ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లకు సూచించారు. నీటి నాణ్యతను కూడా పరీక్షించి, పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలన్నారు. తాగునీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదును పరిష్కరించిన వెంటనే సమస్య తెలిపిన వారికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం పై వారి అభిప్రాయం తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే సమస్య పరిష్కారం అయిన వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫిర్యాదుదారుతో ఒక ఫోటో తీసుకొని, ఉమ్మడి నివేదికను అందించాలని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేయాలన్నారు. ఈ ట్యాంకర్లను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో పనిచేయని బోర్లను గుర్తించి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. సోమశిల, కండలేరు జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల్లో జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలకు సరిపడ నీటి నిల్వలు ఉంచుకోవాలని, అందుకనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీ శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు సకాలంలో చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా పిడి వెంకట్రావు, ఇరిగేషన్, తెలుగుగంగ ప్రాజెక్టు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు కృష్ణమోహన్, రమణారెడ్డి, ఎస్.కె మర్దన్ అలీ, పబ్లిక్ హెల్త్ ఈఈ సంజయ్, పలువురు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలి..

### వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి



నెల్లూరు మే 20(తరణం బ్యూరో )రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని,తద్వారా ఎంతో ఉపయోగమని మండల వ్యవసాయాధికారిణి హైమావతి తెలిపారు.సైదాపురంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సిబ్బంది, రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని వారికి పలు సూచనలు చేశారు.సైదాపురంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులు, వ్యవసాయ సహాయకులు, తదితరులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారిణి హైమావతి రైతులకు పంటలపై అవగాహన కలిగించారు. రైతులు అడిగిన వాటికి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఏ.వో హైమావతి మాట్లాడుతూ...పీ.ఎం ప్రణామ్ ద్వారా భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కలిగించామన్నారు. భూసార పరీక్షలు చేయించుకుంటేనే ఎంతో ఉపయోగమన్నారు. వేసిన పంటకు ఎంత మోతాదులో ఎరువులు,మందులు వాడాలో తెలుస్తుందని, తద్వారా దిగుబడి ఉంటుందని ఆమె వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ సింహ పురి విశ్వవిద్యాలయంలోఈ విద్యాసంవత్సరం నుండి కొత్త ఇంజనీరింగ్ కోర్సులను ప్రారంభిస్తాం...

### విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.ఎం.సుందర వల్లి



నెల్లూరు మే 20(తరణం బ్యూరో )ఈనెల22న విక్రమ సింహపురి విశ్వ విద్యాలయ స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా 20 మందికి 29 బంగారు పథకాలను బహుకరిస్తున్నట్లు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉ పకులపతి ఆచార్య జి. ఎం. సుందరవల్లి చెప్పారు. ఈనెల 22న విక్రమ్ సింహపురి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం సందర్భంగా విశ్వ విద్యాలయ సమావేశ మందిరంలో ఉ పకులపతి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 8, 9 స్నాతకోత్సవాన్ని కాకుటూరులోని వర్సిటీ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. విశ్వ విద్యాలయ స్నాతకోత్సవాలు 22వ తేదీ ఉదయం 11:30 గంటలకు జరుగు తాయని ఆమె చెప్పారు. గవర్నర్ ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 12.55 గంటల వరకు వరకు స్నాతకోత్సవాల కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. స్నాతకోత్సవ వేదిక వద్ద ప్రత్యక్షంగా 275 మంది డిగ్రీలు అందుకోనున్నారని, పరోక్షంగా పోస్టు ద్వారా 3వేల 361 మంది డిగ్రీలు అందుకోనున్నారని మొత్తంగా 3వేల636 మంది విద్యార్థులు తమ ఒరిజినల్ డిగ్రీ పట్టాలు అందు కోనున్నారని ఆమె చెప్పారు. హైదరాబాద్ అపోలో హాస్పటల్లో సేవలు అందించే ప్రముఖ కంటి,ముక్కు, చెవు వైద్యులు డాక్టర్ ఈ.సీ వినయ్ కుమార్ కు డాక్టరేట్ అందిస్తున్నామని ఆమె చెప్పారు. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి. సతీష్ రెడ్డి,స్నాతకో ఉపన్యాసం చేస్తారని ఆమె చెప్పారు. విక్రమ సింహపురి విశ్వ విద్యాలయానికి న్యాక్ సంస్థ ఏ గ్రేడ్ ఇచ్చిందన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి ఏ గ్రేడ్ రావడం వల్ల ప్రత్యేక నిధులు మరియు కొత్త ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం వచ్చింది అన్నారు.ఈ విద్యా సంవత్సరం నుండి ఇంజనీరింగ్ లో కొత్త కోర్సులను ప్రారంభించడానికి చర్యలు తీసుకు న్నామని ఆమె అన్నారు. అలాగే ఆర్ట్స్ సబ్జెక్టులను కొత్త విధానంలో రూపొందించడానికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. విశ్వవిద్యాలయంలో టూరిజం మరియు హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ కోర్సులు అందుబాటులో తీసు కొస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ల తోటి యు.జి ప్రోగ్రామ్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# ఘనంగా రాములవారి పట్టాభిషేకం



నెల్లూరు మే 20(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని తలుపూరు పంచాయితీ పరిధిలో ఉన్న చెర్లోపల్లి హరిజనవాడలో నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా రాములవారి పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని సీతారాముల్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.ఉభయ దాతలుగా పెండం వెంకటేశ్వర్లు,జయలక్ష్మి,ఉష,శ్రీ.కల్యాణ చక్రవర్తి వ్యవహరించారు.

# 21 నుంచి 25 వరకు నిత్య కళ్యాణమూర్తు బ్రహ్మోత్సవములు.





కమలాపురం. మే 20(తరణం విలేఖరి)శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణస్వామి. శ్రీ వల్లి దేవసేన దివికంధర షణ్ముఖ సుబ్రమణ్య స్వామి. సంజీవిని సహిత వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవములు ఈనెల 21 నుంచి 25 వరకు కనులు పండగా శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కమలాపురం మండలం రామాపురం గ్రామంలో వెలసి ఉన్నారు. భూలోకం వైకుంఠం క్షేత్రంలో ఈ భూమిలో ఎక్కడా లేని రూపాలతో నిత్య కళ్యాణమూర్తులు కలిసి ఉన్నారు 1500సంవత్సరాల క్రితం నాటి అత్యంత పురాతన అద్భుత సుందర విగ్రమూర్తులు ఈ ఆలయంలో కలిసి ఉన్నారు స్వస్తి శ్రీ చాంద్రమానేనా శ్రీ శుభకృత నామ సంవత్సరం వైశాఖ శు త్రయోదశి21.05.2024 నుండి 25.05.2024 వరకు ఈ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు అలాగే ప్రతిరోజు ఉత్సవమూర్తుల కు వాహన సేవలు నిర్వహిస్తారన్నా ర మొదటిరోజున21.05.2024. మొదటిరోజు పూజా కార్యక్రమం వివరాలు ఉదయం. గణపతి పూజ. మహా సంకల్పం. అంకురార్పణ. గోపూజ గోరక్షణ. యాగశాల ప్రవేశము. అఖండ దీప స్థాపన.తదితరకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు. ఆలయ నిర్వాహకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# రక్తదాన శిబిరం విజయవంతం..



చిట్వేలి మే 20(తరణం విలేకరి ): రక్తదానం ప్రాణధానమని ప్రతి ఒక్కరు విధిగా రక్తదానం చేయడం అలవాటుగా మార్చుకోవాలని శివయ్య, రెడ్డయ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా అధికారుల అనుమతితో జూనియర్ ఎన్ టి ఆర్ జన్మదినం సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి 50మంది దాతలనుంచి రక్తం సేకరించారు.. వేసవిలో రక్తం సేకరించడం కష్ట మని చిట్వేలి ఎన్ టి ఆర్ అభిమానులు గొప్పగా పనిచేసి ఇంతమందిని ప్రోత్సహించడం అభినందనీయని కడప రెడ్ క్రాస్ సంస్థ డైరెక్టర్ వారిని అభినందించారు.గడికోట. జగదీష్ బాలు, శివకుమార్, కస్తూరి. శరత్, వెంకటరణ పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ దాడిలో గాయపడిన టిడిపి కార్య కర్తలను పరామర్శించిన షాజహాన్ బాషా.



మదనపల్లి మే 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :గత శుక్రవారం రాత్రి జరిగిన వైఎస్ఆర్సీపీ నాయకులు దాడిలో గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలను సోమవారం మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా పరామర్శించారు. మదనపల్లి గ్రామీణ మండలం ఆవులపల్లి పంచాయతీకి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు ప్రభాకర్, సుధాకర్ లపై వైసిపి నాయకుల రాళ్ల ధాడికి తీవ్ర గాయాలతో బాధితులు మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.శుక్రవారం సాయంత్రం చెంబకూరు నుండి స్వగ్రామం ఆవులపల్లికి వెళ్తున్న నేపథ్యంలో తెలుగుదేశం కార్యకర్త ప్రభాకరపై రాళ్ల దాడి చేశారు. ఈ సమయం లో అడ్డొచ్చిన ప్రభాకర్, సుధాకర్ పై దాడి చేశారని పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ కి గ్రామంలో ఓట్లు వేయించారనే అక్కస్సుతో టిడిపి కార్యకర్తలపై దాడి చేసినట్లు ఆరోపించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా స్పందిస్తూ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎవరు అధైర్య పడవద్దు అని వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

# కన్నుల పండుగగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి కళ్యాణం.

## ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ.







మదనపల్లె మే 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి మదనపల్లె మండలం, చిప్పిలి గ్రామం,చిట్టి అన్నవరంలో వెలసిన శ్రీత్రిమూర్త్యాత్మక అనంత లక్ష్మీ సమేత శ్రీసత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా విష్ణు పంచాయతన దేవుళ్లకు, అమ్మవారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ,నూతన వస్త్రధారణ,స్వామి వారి కల్యాణం సందర్భంగా కలశ స్థాపన,నవగ్రహ ఆరాధన, మహా గణపతి హెూమం, పూర్ణాహుతి, అనంతరం కళ్యాణ సభా మంటపం నందు స్వామి వారి కళ్యాణోత్సవము భక్తుల సమక్షంలో ఘనంగాజ రిగినట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం,తదనంతరం భోజనవసతి ఏర్పాటుతో భక్తాదులు భక్తిప్రవత్తులతో పాల్గొన్నట్లు ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ తెలిపారు.కళ్యాణం లో పాల్గొనే భక్తులకు స్వామి వారి కృపాకరుణ కటాక్ష వీక్షణాలు పుష్కలంగా ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని మనసారా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి అధ్యక్షుడు కంచేపల్లి అమరనాథ్, ఆలయ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ,కోశాధికారి విరూపాక్షం దివాకర్,ధర్మకర్తల మండలి సభ్యులు మహేశ్వరుల శివశంకర్,మునిగోటి శ్రీనివాస శర్మ, ఎం.ఆర్.ఎన్.పీ.కుమార్, అక్షింతల కుమారస్వామి, ఆలూరు గౌరీ శంకర్, ఆలయ వ్యవస్థాపకులు వై.ఎస్.ప్రకాశరావు,నెమలి వెంకట రమణ రావు, గొల్లాపిన్ని కృష్ణమూర్తి, సభ్యులు వి.నరసింహా చార్యులు, ధర్మాధిపతి నాగభూషణరావు,అన్నసాగరం రవీ, వీ.కే.చంద్రశేఖర్, అప్పలభట్ల ఆదినారాయణ శాస్త్రి, కాటేపల్లి భాస్కర రావు, కొటికే సుదర్శన రావు, పురోహితం సాయినాథ చక్రవర్తి లు పాల్గొన్నారు

# ఈనెల 23 నుంచి అన్నమయ్య 616వ జయంతి ఉత్సవాలు



రాజంపేట.మే.20 (తరణం ప్రతినిధి)పద కవితా పితామహుడు తొలి తెలుగు వాగ్గేయకారుడు, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు శ్రీ అన్నమాచార్యుల వారి 616 వ జయంతి ఉత్సవాలు ఈనెల 23 వతేదీనుంచి 25వ తేదీ వరకు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామంలో ఇటు అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానంల ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయని తాళ్లపాక ఆలయాల ఇన్స్పెక్టర్ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 23న ఉదయం 9 గంటలకు తిరుపతి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల చే గోష్టి గానం ,సప్తగిరుల సంకీర్తనలు కార్యక్రమం ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఉదయం 10:30 గంటలకు శ్రీనివాస కళ్యాణం ఉ ంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు ఉదయ భాస్కర్, హేమమాలిని బృందం వారిచే సంగీత సభ, సాయంత్రం 6:30 గంటలకు అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద శ్రీవారికి ఊంజల సేవ ,ఏడు గంటలకు వై శ్రీనివాస్ , ఎం లక్ష్మి కుమారి బృందం వారిచే హరికథ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 24న సాయంత్రం 6 గంటలకు తాళ్లపాక లో సుబ్రహ్మణ్యం, దేవిక, ఆర్ శ్యాం కుమార్ ఆర్ తులసి బాయి బృందం వారిచే సంగీత సభలు, రాత్రి 7 గంటలకు జి అనసూయ, పి వనజ కుమారి లచే హరికథ కాలక్షేపం ఉంటుందని వివరించారు. 25న సాయంత్రం 6 గంటలకు ఎం రవిచంద్ర ఏ మోనాలని బృందం చే సంగీత సభ, రాత్రి 7 గంటలకు తాళ్లపాకలో ఎం మాధవి బృందం వారి హరికథ , అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద శ్రీ కోదండ రామ కళా నాట్యమండలి బృందం బోయినపల్లి వారిచే ప్రత్యేక నాటక ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కావున రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కౌంటింగ్ కొరకు ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### ఎలాంటి పొరపాట్లు జరగకుండా...
### పనులు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలి
### కౌంటింగ్ కు మూడు అంచల భద్రత
### కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలి
### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్



అన్నమయ్యమే 20 (తరణం బ్యూరో )సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు... ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులను ఆదేశించారు.సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో... ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి సాయి ఇంజనీరింగ్ కళాశాలలో చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, ముగిసిందని... ఇందుకు కృషి చేసిన అధికారులందరికీ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే జూన్ 4న నిర్వహించే ఎన్నికల ఓట్ల లెక్కింపు నిమిత్తం అన్ని విధాల సంసిద్ధంగా ఉండాలని, ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా... నిబంధనల మేరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రక్రియను మొదలు పెట్టాలని, అలాగే 8.30 గంటల నుంచి ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ కౌంటింగ్ ప్రక్రియపై జారీ చేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా అన్ని ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేసుకోవాలన్నారు. కౌంటింగ్ హాలులో నిబంధనల మేరకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసుకోవాలని.. కౌంటింగ్ కేంద్రాల్లో బ్యారికేడింగ్, ఆర్ఓ టేబుల్, కౌంటింగ్ స్టాఫ్ టేబుల్స్, ఏజెంట్ల సీటింగ్, లైట్లు, ఫ్యాన్లు, కంప్యూటర్ సిస్టమ్స్, ఇంటర్నెట్ తదితర అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. అబ్జర్వర్ల లాంజ్ కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రత్యేకంగా బ్యారీ కేడింగ్ ఉండాలని, అలాగే కౌంటింగ్ కేంద్రంలో మరియు స్ట్రాంగ్ రూము నుంచి ఈవీఎంలను కౌంటింగ్ హాలుకు తీసుకొచ్చే దారిలో బ్యారికేడింగ్ తో పాటు సీసీ కెమెరాలు ఉండాలని, కౌంటింగ్ హాలు లోకి ప్రవేశించేందుకు అధికారులకు మరియు ఏజెంట్లకు విడిగా బ్యారికేడింగ్ ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో నిర్దేశిత ప్రాంతంలో మీడియా కేంద్రం ఏర్పాటు చేయాలని... ఆయా నియోజకవర్గాల రౌండ్ వారి ఫలితాల ప్రకటనలను మీడియా కేంద్రానికి వెనువెంటనే పంపాలని ఆర్వో లకు సూచించారు. కౌంటింగ్ కేంద్రానికి అవసరమైన లైటింగ్ ఏర్పాటుతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, ఇందుకు తగ్గిన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆహారం, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ల అందరికీ తగిన శిక్షణ ఇవ్వాలని.. ఇందుకు షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు రోజు ఎక్కడ కూడా కౌంటింగ్ కేంద్రంలో లెక్కింపు ప్రక్రియ ఆగరాదు. వర్షం సూచన ఉన్నందున కౌంటింగ్ కేంద్రాల వద్ద రెయిన్ ప్రూఫింగ్ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో అధికారులతో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బ్లాస్టింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

### సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్.



మదనపల్లె మే 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) అక్రమ బ్లాస్టింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం అమ్మచెరువు మిట్ట వద్ద వెలుగు ప్రత్యేక పాఠశాల వెనుక వైపున జరుగుతున్న బ్లాస్టింగ్ పనులను కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. అనంతరం స్థానికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అక్రమ బ్లాస్టింగ్ ఆపాలి, బ్లాస్టింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి, కబ్జా దారులకు అండగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఐటియుసి నాయకుడు జి.కృష్ణమూర్తి లు మాట్లాడుతూ మదనపల్లి మండలం కోళ్లబైలు రెవెన్యూ గ్రామంలో భూ కబ్జాలకు, అక్రమాలకు అంతే లేకుండా పోయిందని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ల మధ్యలో అర్ధరాత్రి పూట సర్వేనెంబర్ 529 లో ఉన్న గుట్టలో బ్లాస్టింగ్లు చేయడం వలన భూమి కంపించి ఇల్లు కదులు తున్నాయని చెప్పారు. వెలుగు స్కూల్ లో ఉన్న మానసిక వికలాంగులు వృద్ధులు అనేక ఇబ్బందులు పడు తున్నారన్నారు. కబ్జాదారులకు అధికారుల వత్తాసు పలకడం వలనే అక్రమ బ్లాస్టింగ్ లు జరుగుతున్నాయని ఆరోపించారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్పందించి అక్రమ బ్లాస్టింగ్ ఆపాలని లేనిపక్షంలో ప్రజలందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నగర్, బృందావన్ కాలనీ, జగన్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆశాలకు ఎన్నికల అలవెన్సులు వెంటనే మంజూరు చేయాలి.

### ఏఐటీయూసీ నాయకుల డిమాండ్.



మదనపల్లె మే 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలకు ఎన్నికల అలవెన్సును తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మదనపల్లి ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ప్రతి ఆశా కార్యకర్తకు రూ.500 చెల్లించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలకు ఇప్పటి వరకు అలవెన్సులు అందజేయక పోవడం బాధాకరమని చెప్పారు.గతంలో పది,ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించిన వారికి కూడా అలవెన్సు ఇవ్వలేదన్నారు. కరోనా కాలంలో కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.వెయ్యి చొప్పున ఆరు నెలలకు రూ.6 వేలు విడుదల చేసినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, రెడ్డప్ప, మురళి, భావాజాన్,హరి లు పాల్గొన్నారు.

# జూ.ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా మజ్జిగ వితరణ

### ..పాశర్ల ప్రసాద్



(సింహాచలం.మే20,తరణం ప్రతినిధి)యంగ్ టైగర్ ఎన్టీఆర్ 4,వ జన్మదినం సందర్భంగా సింహాచలం జంక్షన్ లో పాశర్ల తరుణ్ ఆదిత్య ఆధ్వర్యం లో మజ్జిగ మరియు అరటిపళ్ళు పంపిని కార్యక్రమం చెయ్యడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాశర్ల ప్రసాద్ గారు పాల్గొని మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఏవిధంగా సినీ జీవితం లో ఒక వెలుగు వెలిగారో, జూనియర్ కూడా అదే స్థాయిలో ఉన్నారని కొనియాడారు,తాతకు తగ్గ మనవడు జూనియర్ ఎన్టీఆర్ అని అన్నారు.అలాగే పాశర్ల తరుణ్ ఆదిత్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నందమూరి హీరోలు జన్మదిన వేడుకలు ఇలాగే పది మందికి ఉపయోగపడేలా జరుపుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు తిరుపతి శ్రీను,దాసరి పైడిరాజు,బంతి శ్రీను,వాసు, జనార్దన్,హరి తదితరులు పాల్గొన్నారు.

21.05_Thur-Tharanam 1-8.qxd 5/20/2024 8:03 PM Page 8



# అప్పుడు 40.. ఇప్పుడు 22 రోజులు

## ఎన్నికల ఫలితాల కోసం నిరీక్షణ

రాజంపేట.మే.20 (తరణం ప్రతినిధి)సార్వత్రిక ఎన్నికలు ముగిసిన రోజు నుంచి ఫలితాల వెల్లడి కోసం ఇంకా పది రోజులు నిరీక్షించాల్సిందే. దేశవ్యాప్తంగా ఇప్పటికే ఐదు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. మరో రెండు దశలు ఉన్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. 2019 లోక్ సభ ఎన్నికల సందర్భంగా కూడా ఫలితాల కోసం సుమారు 40 రోజులు పాటు నిరీక్షించాల్సి వచ్చింది. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ ఈనెల 13న సోమవారంతో ముగియడంతో ఫలితాలు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉన్నాయి. రాజంపేట పార్లమెంటు అసెంబ్లీ స్థానాలలో ప్రధాన పార్టీలైన టిడిపి వైసిపి అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఎవరు విజేత అనేది చెప్పలేని పరిస్థితి నెలకొంది. ప్రధాన పార్టీల మధ్య పోరా హెూరీగా పోరు సాగింది. ఈ నేపథ్యంలో ఓటరు నాడిని పసికట్టేందుకు పార్టీలు అనేక కోణాల్లో విశ్లేషణలు మొదలుపెట్టాయి అన్ని పార్టీల అభ్యర్థులు నాయకులు ఓటింగ్ పై శాసనసభ నియోజకవర్గాల వారీగా అనుకూల ప్రతికూల పరిస్థితులపై పలు కోణాల్లో వారం రోజుల నుంచి విశ్లేషణలను సాగిస్తున్నారు రాజంపేట పార్లమెంట్ అసెంబ్లీ స్థానలలో ఎవరు విజయం సాధిస్తారనేదే వచ్చేనెల నాలుగున ఫలితం రానుంది.మేనిఫెస్టో పై నే కూటమి ఆశలు. కూటమి అభ్యర్థులు ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో పైనే ఈ ఎన్నికల్లో విజయానికి దోహదం చేస్తుందని కూటమి పార్టీ లైన టిడిపి జనసేన భాజపా నేతలు భావిస్తున్నారు రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని మరికొందరు అంటున్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా సాధన, మెడికల్ కాలేజీ, గత నాలుగున్నర సంవత్సరాలు గా జరిగిన వైసీపీ పాలనలో రాజంపేట నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని కసితో ప్రజలు ఓటు వేశారని అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు అంగన్వాడీలు వైసిపి పాలనలో చాలా ఇబ్బందులు పడ్డామని , అనేకరకాలుగా నష్టపోయామని మళ్లీ వైసీపీ వస్తే భరించలేమని కసితో కూటమి అభ్యర్థులకే ఓట్లు వేశారని కూటమి పార్టీల నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.లినవరత్నాలు, సంక్షేమ ఫలాలు, నగదు పంపిణీ పైనే వైసీపీ ఆశలు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు నవరత్నాల పేరుతో అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆ పథకాలను సచివాలయం వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ తీసుకెళ్లి అన్ని వర్గాల్లో ఉన్నటువంటి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందేలా చేశారని దీంతో ఓటర్లందరూ వైసిపి వైపే మొగ్గ చూపారని, తప్పకుండా తాము ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామని వైసిపి నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల్లో కూడా కోటమే అభ్యర్థుల కంటే తామే అత్యధికంగా ఒక్కొక్క ఓటుకు ₹3,000 చొప్పున నగదు పంపిణీ చేసి ఓటర్లను తమ పార్టీ వైపు తిప్పుకొని ఆకట్టుకున్నామని మరికొందరు వైసీపీ నేతలు గట్టిగా చెబుతున్నారు. దీంతో పోలింగ్ సరళి తమను విజయతీరాలకు చేరుస్తుందని వైసీపీ నేతలు గట్టిగా చెబుతున్నారు. లిమోడీ హవా కలిసొస్తుంది..గతంలో ఎన్నడూ లేని విధంగా రాజంపేట పార్లమెంటులో భాజపా అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సత్తా చాటుతూ విజయం సాధిస్తారని ఆ పార్టీ సీనియర్ నేతలు సాయి లోకేష్, నాగోతు రమేష్ నాయుడు, పోతు గుంట రమేష్ నాయుడు ధీమాతో ఉన్నారు. లోక్సభ ఎన్నికల ప్రచారానికి వచ్చిన స్పందన ఓటింగ్ సాగిన తీరు తమకు కలిసొస్తుందని అంచనా వేస్తున్నారు యువత పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొనడం కనిపించిందని విశ్లేషిస్తున్నారు మోడీ హవా రామ మందిర నిర్మాణ ప్రభావం ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందని భాజపా నాయకులు చెప్పడం విశేషం.

# చిత్ర కళా పోటీలతో సృజనాత్మకత, భావవ్యక్తీకరణ చేయవచ్చు

## ..ఎంఇవో కె.చిట్టిబాబు

(అనకాపల్లి.మే20,తరణం ప్రతినిధి)చిత్ర కళా పోటీల్లో పాల్గొనడం ద్వారా సృజనాత్మకత, భావవ్యక్తీకరణ వెల్లివిరుస్తుందని తద్వారా ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని మండల విద్యాశాఖాధికారి (ఎంఇవో)-1 కె.చిట్టిబాబు పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో 15 రోజులుగా జరుగుతున్న ఉచిత చిత్ర లేఖనం శిక్షణా తరగతులు సోమవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చిట్టిబాబు మాట్లాడుతూ చిత్రాన్ని ఆవిష్కరించడంలో గల నేర్పు, రంగుల కలయిక చిత్రకారుని ప్రతిభను, కళా దృష్టిని తెలియజేస్తాయని చెప్పారు. చిన్నతనం నుంచి విద్యార్థులకు చిత్రకళలో మెళకువలు ఈ శిక్షణ శిబిరంలో నేర్పించడం అభినందనీయమన్నారు. ప్రముఖ చిత్రకారులు రాజా రవి వర్మ, వడ్డాది పాపయ్య, అంట్యాకుల పైడిరాజుల గురించి చిన్నారులు తెలుసుకోవాలన్నారు. బాల్య దశ నుంచి చిత్రలేఖనం అవవరచుకోవడానికి వీలుగా ప్రభుత్వ విద్యా సంస్థలు సేవలందిస్తున్నాయన్నారు. చిత్ర లేఖనంపై ఆసక్తి కలిగేలా బొమ్మలు గీయడం, అంతేకాకుండా దగ్గరుండి ప్రాక్టీస్ చేయించడం ... విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడం ప్రధాన బాధ్యతగా తీసుకున్న శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. చిత్ర లేఖనం కొందరికి హాబీ, మరికొందరికి ప్యాషన్, ఒక అందమైన బొమ్మను చూస్తున్నప్పుడు కలిగే అనుభూతి వేయి వీణల సంగీతంతో సమానమన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు చదువుతో పాటు ఇతర వ్యాపకాలపైనా దృష్టిపెట్టాలన్నారు. ఆటలు, నృత్యాలు, కళలపైనా ఇష్టం పెంచుకోవాలన్నారు. అటువంటి వాటిలో చిత్రలేఖనం ప్రధానంగా నిలుస్తుందని ఎంఇవో చిట్టిబాబు అన్నారు. మదిలో మెదిలే ఆలోచనలు, ఊహకందని ఆలోచనలకూ దృశ్య రూపం ఇవ్వడమే చిత్ర లేఖనమన్నారు. విద్యార్థుల్లోని సహజమైన సృజనాత్మక నైపుణ్యం పెంపుదలకు చిత్రలేఖనం



దోహదపడుతుందన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రంథాలయ మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, డ్రాయింగ్ సీనియర్ ఉపాధ్యాయుడు బొడ్డేడ సూర్యనారాయణ, గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గఅప్పారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం డ్రాయింగ్ పోటీలలో సీనియర్స్, జూనియర్స్ విభాగం విజేతలకు మండల విద్యాశాఖాధికారి చిట్టిబాబు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇవో చిట్టిబాబు, డ్రాయింగ్ శిక్షకులు ఎం.అనిరుద్, సానా లావణ్య, కర్రి హారికలను ఘనంగా గ్రంథాలయం కార్యవర్గం సత్కరించింది.

# ప్రొద్దుటూరు మదర్ థెరీసా సేవా వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు పంపిణీ.

### -మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో
### -ఆర్ కె హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సహకారంతో నిత్యావసర వస్తువులు పంపిణీ.

కడప మే 20( తరణం బ్యూరో) వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు పట్టణం, నంగనూరు పల్లె వెళ్ళే దారి నందు గల ప్రొద్దుటూరు మదర్ థెరిస్సా సేవా వృద్ధాశ్రమమునకు ఆర్ కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సహకారంతో మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇరవై వేల రూపాయల విలువచేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొద్దుటూరు పట్టణ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణా రెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారు కొంతమంది వ్యక్తులతో సమూహంగా ఏర్పడి జీవనోపాధి కోసం కువైట్ తదితర విదేశాలకు వెళ్లి జీవనం సాగిస్తూ, వచ్చిన ఆదాయంలో కొంత భాగం రాష్ట్రంలోని 11 ఆశ్రమాలకు, అందులో కడప జిల్లాలో 5 ఆశ్రమాలకు సహాయం చేస్తున్నారని, పిల్లలు ఉండి కూడా వీళ్ళను ఇలా వృద్ధాశ్రమంలో వదిలి పెట్టడం చూస్తుంటే నాకు భాధగా ఉందని,భవిష్యత్తులో మా పోలీస్ డిపార్ట్ మెంట్ నుండి ఇటువంటి ఆశ్రమాలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామీణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ లు చిరంజీవి, శివ ప్రసాద్, స్వర్ణ కారుల సంఘం అధ్యక్షుడు మురళీ, వ్యాపారవేత్త




వేములపాటి సూర్య నారాయణ రెడ్డి,ఆదరణ సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ, మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణు వర్ధన్, ఎన్ వై కే వాలంటీర్ నరేష్, ఆశ్రమ నిర్వాహకులు రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నందు ఇంటర్మీడియట్ నందు ప్రవేశం కొరకు కౌన్సిలింగ్

## -జిల్లా సమన్వయ అధికారి ఎల్ మాధవిలత

కడప మే 20 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను జూనియర్ ఇంటర్మీడియట్ లో (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశ పరీక్ష వ్రాసిన బాలురు మరియు బాలికలకు, ఈ నెల 22,23 తేదీలలో గురుకులాల్లో ప్రవేశాలకు కౌన్సిలింగ్ జరుగును అని జిల్లా సమన్వయ అధికారి ఎల్ మాధవిలత అన్నారు. ఈ నెల 22న కడప జిల్లా పరిధిలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకులాలో జూనియర్ ఇంటర్మీడియట్ లో ప్రవేశ పరిక్ష వ్రాసిన బాలురకు గండిక్షేత్రం గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ జరుగును అని అన్నారు. బాలికలకు చిన్నచౌక్ గురుకుల పాఠశాలలో ఈనెల 23న కౌన్సిలింగ్ నిర్వహించన్నట్లు తెలిపారు. బీ ఆర్ ఏ జి ఇంటర్ సెట్ 2024 లో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్ల భర్తీ ఉంటుంది అని పేర్కొన్నారు. బాలుర గురుకులలో 284 ఖాళీలు, భాలికల గురుకులలో 441 ఖాళీ ల భర్తీకి 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వసిస్తునట్లు తెలిపారు. 22,23 తేదిల్లో ఉదయం 9:00 గంటలకు కౌన్సిలింగ్ ప్రారంబం అవుతుందన్నారు. మెరిట్ కార్డు, పరీక్ష హాల్ టికెట్, ర్యాంక్ కార్డ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పదవ తరగతి మార్క్స్ మేమో మరియు స్టడీ సర్టిఫికేట్ ఆధార్ వెంట తీసుకురావాలని సూచించారు. మొత్తం 725 సీట్లు ఖాళీలు ఉన్నాయి అని అన్నారు.

# రెండు రోజులు పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం

రాజంపేట. మే .20 (తరణం ప్రతినిధి)అన్నమయ్య డ్యాంలోని ఫిల్టర్ల ద్వారా రాజంపేట పట్టణానికి సరఫరా అయ్యే మంచి నీటికి మంగళ, బుధవారాల్లో రెండురోజుల పాటు అంతరాయం కలగనుంది. మండలంలోని బోయినపల్లె వై జంక్షన్ వద్ద 400 ఎంఎం మెయిన్ పైపులైన్ లీకేజి అవుతున్న కారణంగా మరమ్మత్తు పనులు చేపట్టాల్సి ఉన్నందున రెండు రోజులు పట్టణానికి నీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయానికి పట్టణ ప్రజలు సహకరించి, నీటిని పొదుపుగా వాడుకోవాలని కమీషనర్ కోరారు.

# చక్రయపేట మండలంలో వంద మామిడిచెట్లు నరికివేత



చక్రాయపేట మే 20 తరణం విలేఖరిమండలంలో మారెళ్లమడకలో మామిడి చెట్లు నరికేసిన దుండగులు బొజ్జా పార్థసారథిరెడ్డి, వాసుదేవరెడ్డికి చెందిన వంద చెట్లు నరికివేత పొలంలో చెట్లు నరికిన కొడవళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

# అమెరికాలో తెలుగు మహిళకు అరుదైన గౌరవం



విజయవాడ మే 20(తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడకు చెందిన జయ బాదిగకు అగ్రరాజ్య మైన అమెరికాలో అరుదైన గౌరవం దక్కింది. కాలిఫోర్నియాలోని శాక్ర మెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా ఆమె నియమి తులయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాలిఫోర్నియాలో జడ్జిగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తిగా జయ నిలిచారు. 2022 నుంచి ఇదే కోర్టులో కమీషనర్గా కొనసాగుతూ హైదరాబా ద్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం అమెరికా వెళ్లిన ఆమె బోస్టన్ విశ్వవిద్యాలయంలో ఎంఏ పూర్తి చేశారు. 10 ఏళ్లకు పైగా న్యాయవాద వృత్తిలో ప్రైవేట్ ప్రాక్టీస్లో కొనసాగించారు. ఈ క్రమంలో లాభాపేక్ష లేకుండా పలు కేసుల్లో ప్రభుత్వం తరఫున వాదించిన ఘనత ఆమె సొంతం.

# కుక్కునూరు, వేలేరుపాడులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

## - డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్



ఏలూరు మే 20 (తరణం ప్రతినిధి)ఏజెన్సీ గిరిజన గ్రామాలలో ఈ నెల 17వ తేదీ నుండి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయని డిపిఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో స్థానికులు కొంత మంది డేఏరియాతో ఆసుపత్రి బారిన పడిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించమని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సందర్భంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో పలు గ్రామాలలో మురుగు కాలువలు శుభ్రపర్చడం, రోడ్లు తుడవడం, త్రాగునీరు ట్యాంకులు క్లోరినేషన్ చేయడం, దోమల నివారణకు ఫాగ్గింగ్ యంత్రాలతో పొగ పిచికారీ చేయడం తదితర కార్యక్రమాలు పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ కుక్కునురులో రక్షిత త్రాగునీరు ట్యాంకు పైకెక్కి పరిశీలించారు. 5వేల 6 వందల మంది జనాభాకు త్రాగునీరు సరఫరా చేసే ట్యాంకు క్లోరినేషన్ శుభ్రతపై ఆరా తీశారు. పంచాయతీ సిబ్బంది శ్రద్దపెట్టి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పూర్తి చేయాలని డీపీఓ అన్నారు. కార్యక్రమంలో డి.యల్.పి.ఓ రాజాల్లాహ్, పంచాయతీ కార్యదర్శి మోహనరావు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.